# కాజీపేటలో గంజాయి విక్రయదారుడి అరెస్ట్, రిమాండ్

**11కిలోల గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం**

కాజీపేట, నవంబర్ 5 : ఒడిశా రాష్ట్రంలో గంజాయి కొనుగోలు చేసి కాజీపేట రైల్వే స్టేషన్ ముందు ఆటో ప్రాంగణంలో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి 11 కిలోల గంజాయి, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏసీపీ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ.. పట్టణంలోని ఆటో స్టాండ్ సమీపంలో శనివారం ఓ వ్యక్తి బ్యాగుతో అనుమానాస్పదంగా కనిపించగా, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సంజీవరావు సహకారంతో పోలీసులు బ్యాగును తనిఖీ చేశారు. అందులో 11 కిలోల గంజాయి లభించగా, పోలీసులు ఆ వ్యక్తిని స్టేషన్‌కు తరలించారు. నిందితుడు బీహార్ రాష్ట్రం, మధుబాని జిల్లాకు చెందిన కూరగాయల వ్యాపారి శత్రుదన్ భోగేందర్ మహతోగా గుర్తించామన్నారు. ఆర్థిక ఇబ్బందులతో పాటు తల్లిదండ్రులు అనారోగ్యంతో ఉండడంతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు ఎలా సంపాదించాలని స్నేహితుడు సంతోష్‌ను అడుగగా, గంజాయి విక్రయం గురించి చెప్పాడని, ఈ నెల 3న ఒడిశాలోని బర్మాపూర్‌లో మహతో 11 కిలోల గంజాయిని రూ.1800లకు కొనుగోలు చేసి రైలులో కాజీపేటకు చేరుకున్నాడు. ఆటో స్టాండ్‌లో విక్రయించాలని చూస్తుండగా పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. గంజాయి విలువ రూ.2,75,000 ఉంటుందన్నారు. నిందితుడిపై మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. సమావేశంలో సీఐ సార్ల రాజు, టాస్క్‌ఫోర్స్ సీఐ బాబూలాల్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లోకి వలసల వెల్లువ

- పాలకుర్తి నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న విపక్షాలు
- తొర్రూరులో 500 మందిని పార్టీలోకి ఆహ్వానించిన పలికిన మంత్రి ఎర్రబెల్లి
- కాంగ్రెస్ సహా వివిధ పార్టీలు, సామాజిక సంఘాల నేతల చేరిక



తొర్రూరు: బీఆర్ఎస్‌లో చేరిన మహిళలు, యువకులు, కాంగ్రెస్ శ్రేణులతో బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు, నవంబర్ 5 : పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసల వెల్లువ కొనసాగుతున్నది. కాంగ్రెస్ సహా బీజేపీ, వివిధ సామాజిక వర్గాల నేతలు, వృత్తి సంఘాల నాయకులు, వివిధ వర్గాల ప్రజలు, యువకులు భారీ ఎత్తున బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా, తొర్రూరు మండలం అమ్మాపురం, జీకే తండా, వెలికట్ట, ఫత్తేపురం, ఖానాపూర్, ధర్మాతండాకు చెందిన 500 మంది మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామం నుంచి బుడిగ జంగాల సంఘానికి చెందిన 70 మంది, అదే గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు 50 మంది, వివిధ సామాజిక సంఘాల సభ్యులు వందమందితోపాటు మరి కొందరితో కలుపుకుని మొత్తం 250 మంది వేర్వేరుగా బీఆర్ఎస్‌లో చేరారు. అమ్మాపురం జీకే తండా నుంచి 150 మంది, వెలికట్ట గ్రామం నుంచి 50 మంది, ఫత్తేపురం నుంచి మాజీ ఎంపీటీసీ అనిమిరెడ్డి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో 10 మంది, ఖానాపూర్ నుంచి కాంగ్రెస్ వార్డు సభ్యులు మాచర్ల వెంకన్నగౌడ్ నాయకత్వంలో 10 మంది, ఫత్తేపురం ధర్మాతండా నుంచి 40 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. దేశంలో బీఆర్ఎస్ పార్టీ మాత్రమే కార్యకర్తల కోసం, వారి సంక్షేమం కోసం పనిచేస్తున్నదని తెలిపారు. బీఆర్ఎస్ లాంటి పార్టీ దేశంలో లేదన్నారు. కార్యకర్తల కోసం బీమా ప్రీమియం కట్టి ఏ కారణం చేత చనిపోయిన ఆ కార్యకర్తల కుటుంబానికి రూ.2 లక్షల బీమా అందజేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దాదాపు కోటి మంది సభ్యులున్న పార్టీ మరోటి లేదన్నారు. అనుభవజ్ఞుడైన సీఎం కేసీఆర్ నేతృత్వం, సమర్థవంతమైన కేటీఆర్ యువ నాయకత్వం బీఆర్ఎస్ సొంతమన్నారు. బీఆర్ఎస్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం మాత్రమే భవిష్యత్ భారతావనికి దిక్సూచి అని వివరించారు. పార్టీలో చేరిన వాళ్లందరికీ సముచిత గౌరవం, గుర్తింపు దక్కుతాయని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఈ ఎన్నికల్లో తన విజయం కోసం పనిచేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.





ముదిరాజ్ అత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి

# సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- నాగజ్యోతి గెలుపు పక్కా.. మెజార్టీనే తేలాల్సి ఉంది
- అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు
- బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి
- ములుగులో వెంకటాపూర్ మండల ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం

ములుగు, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ) : సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ముందుకు సాగుతున్నదని ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో వెంకటాపూర్ మండల ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన 20 ముదిరాజ్ కుటుంబాలు ఆ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగజ్యోతిని ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించినప్పటి నుంచి నేటి వరకు బీఆర్ఎస్‌లో కాంగ్రెస్, బీజేపీకి చెందిన నాయకులు భారీగా చేరారని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ఆదరించి కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను గడపగడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. 60 ఏండ్లలో సాధ్యం కాని హామీలను ఇప్పుడు సీఎం కేసీఆర్ పథకాలను కాపీ కొట్టి అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసంచేయాలని చూస్తునారన్నారు. నాగజ్యోతి గెలుపు నియోజకవర్గంలో ఖాయమైందని, మెజార్టీ మాత్రమే తేలాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గై రుద్రమదేవి, వెంకటాపూర్ మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు, ఎంపీపీ బుర్ర రజితా సమయ్యగౌడ్, ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు వెంకన్న, సర్పంచులు స్వప్న, శ్రీధర్‌రావు, రామంజాపూర్ క్లస్టర్ ఇన్‌చార్జి కూరెళ్ల రామాచారి, మండల సమన్వయ కమిటీ సభ్యుడు యాదగిరి, నాయకులు గండి కుమార్, భద్రయ్య, రాజు, మెట్టు సురేశ్, పొంతం రాజయ్య, అనిల్, రాజన్న పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్

# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

**రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి**

ములుగురూరల్, నవంబర్ 5 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రతి గ్రామంలో అభివృద్ధి సాధ్యమైందని రెడ్కో చైర్మన్, మండల ఎన్నికల ఇన్‌చార్జి ఏరువ సతీశ్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని కాసిందేవిపేట గ్రామంలో ఉప సర్పంచ్ మొదుదల ఐలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వేలూరి మహేందర్‌రెడ్డి, ఉప్పల రఘుపతి, ఉప్పల సాంబశివరెడ్డి, దేవేందర్, స్వామిరావు, మేదుదుల మహేందర్ బీఆర్ఎస్‌లో చేరారు. వారికి సతీశ్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని సూచించారు. ఉచిత కరెంట్ వద్దంటున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్కకు ఓటు ద్వారా ప్రజలు సమాధానం చెప్పాలన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు బంధు ఇవ్వొద్దని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తూ ప్రచారంలో బీఆర్ఎస్‌ను బదునాం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు భూక్యా అమర్‌సింగ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రాజాహుస్సేన్, యూత్ కమిటీ అధ్యక్షుడు ఎండీ అసీమ్ అక్తర్, సీనియర్ నాయకులు అంకూస్, సద్దాల రాములు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ ఒకరి మృతి

డోర్నకల్, నవంబర్ 5 : చికిత్స పొందుతూ ఒకరు మృతిచెందిన ఘటన డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో ఆదివారం జరిగింది. హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు కథనం ప్రకారం.. డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన జూవ్వ కీల్‌రావు(48) శనివారం రాత్రి అంబేద్కర్ నగర్ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, గార్లకు చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనంతో ఢీ కొట్టాడు. దీంతో కీల్ రావు తలకు తీవ్రగాయాలు కాగా, స్థానికులు 108వాహనంలో మహబూబాబాద్ ఏరియా వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. మృతుడి అన్న లాజరస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★జనగామలోని హేమ హ్యుందయ్ కార్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (2 వీలర్ కలిగి ఉండాలి) ఏదైనా డిగ్రీ పూర్తి వివరాలకు బయోడేటాతో 06-11-2023 నాడు ఉ|| 11.00 నుండి సా|| 5.00 వరకు సంప్రదించగలరు. సంప్ర: హేమ హ్యుందయ్, హైదరాబాద్ రోడ్, జనగామ. సెల్: 9154921941 NTW-13449

★హన్మకొండలోని ప్రముఖ లోన్స్ ఆఫీసు నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/-, సంప్రదించండి సెల్: 9440805391. NTW-321463

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600. NT-320535

★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999. NT-320244

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-315036

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438. NT-320354

**PLOT FOR SALE**

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180. NT-318000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565